వృదయం



# గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమం

## -2వ వార్డు హాజీపూర లో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 2వ వార్డు హాజీపూర కాలనీ లో శుక్రవారం పర్యటించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వార్డులోని డ్రైనేజీ రోడ్లు శానిటేషన్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు ఇటీవల మంజూరైన నిధులలో భాగంగా వార్డులో అవసరమైన పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మున్సిపల్ డీఈ కమిషనర్ లను ఎమ్మెల్యే ఆదేశించారు వార్డు ప్రాంతం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా రోజు వారీ శుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని వార్డ్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది కి సూచనలు చేశారు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు 2వ వార్డులో పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులు కూడా వెంటనే పూర్తి చేసేలా తక్షణ ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మాజీ కౌన్సిలర్లు పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఫహీమ్ 2వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వాషిక్ రహమాన్ ఎండీ తహసీర్ ఎండీ అభిద్ ఆనంద్ ఎండీ అస్లాం ఎండీ అజ్మత్ ఎండీ ఇమ్రాన్ ఎండీ ఇలియాస్ ఖలీల్ యూసుఫ్ అలీ ఎండీ షెబాజ్ అలీ నసీర్ మసూద్ అలీమ్ ఎండీ షోయబ్ అలీ బుర్హాన్ రాయన్ ఒసామా ఆరిఫ్ ఉమర్ సుఫియాన్ జావీద్ వాజీద్ మునీర్ అఫ్రోజ్ చాంద్ థమ్సీర్ అల్మాస్ సమీర్ మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గంలో రహదారుల పరిశీలన

## ♦ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్ మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట రోడ్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల మెయిన్ రోడ్ ఫకీర్ కొండాపూర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం సాంక్షన్ అయిన చాలా రోడ్లు ఇంకా పూర్తి కాకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని తెలిపారు కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల కాకపోవడం వల్ల పనులు ఆగిపోయాయని ప్రతి రోజూ ఈ రహదారులను ఉపయోగించే ప్రయాణికులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు తెలియజేశారు ఇబ్రహీంపట్నం మెయిన్ రోడ్ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో స్థానికులకి తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు అక్కడ డబుల్ రోడ్ వేయడంతో పాటు డివైడర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఫకీర్ కొండాపూర్ బ్రిడ్జి గురించి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పిల్లర్లు వేసి పనులు ఆగిపోయిన పరిస్థితిని ఖండించారు వర్షాకాలంలో ప్రజలు అటు ఇటు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుందని బిల్లులు ఇవ్వక 8శాతం కమిషన్ అడుగుతున్నారని తెలిపారు బ్రిడ్జి పనులను తిరిగి వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చుకునేలా స్పందిస్తానని ప్రజలకు మరింత సురక్షితమైన నాణ్యమైన రహదారులు అందించడమే తన ప్రాధాన్యమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా స్థిరమైన దీర్ఘకాలిక రహదారి నిర్మాణం చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్ డీఈ సత్యనారాయణ ఏఈ లక్ష్మీకాంత్ ఫైజాన్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధి దిశగా కీలక అడుగు

## -నూతన ఎంపీడీవో ఎంపీఓ లతో కలెక్టర్ సమీక్షా సమావేశం.

## -పారదర్శక పరిపాలన కై నూతన ఎంపీడీవో ఎంపీఓ లతో కలెక్టర్ విస్తృత సమావేశం.



జగిత్యాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లాలో నూతనంగా నియమితులైన ఎంపీడీవో ఎంపీఓ అధికారులతో సమావేశమై వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పథకాల అమలు గ్రామ స్థాయి పరిపాలనా విధానాలపై విస్తృతంగా చర్చించారు ఈ సందర్భంగా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి వ్యవస్థలో ఎంపీడీవో ఎంపీఓ లు ఎంతో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా సమయానుసారంగా అందించేందుకు ప్రతి అధికారి నిబద్ధతతో పని చేయాలని సూచించారు కలెక్టర్ ముఖ్యంగా క్రింది అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు పంచాయతీరాజ్ చట్టంపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని తెలియజేశారు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ హౌసింగ్ ఎస్బిఎం జేజేయం వంటి ప్రభుత్వ ఫ్లాగ్షిప్ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని అవినీతి నిర్లక్ష్యం ఆలస్యం వంటి విషయాలపై శాఖ అధికారులు జీరో టాలరెన్స్‌తో పని చేయాలని హెచ్చరించారు ప్రజలతో నేరుగా మమేకమవుతూ జట్టు భావనతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజగౌడ్ డిపిఓ రేవంత్ అడిషనల్ డిఆర్డివో మదన్మోహన్ ఎంపిడివో ఎంపివోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కార్తీక మాసం చివరి వారం సందర్భంగా గౌడ సంఘం సభ్యుల వనభోజన కార్యక్రమం




జగిత్యాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత పవిత్రమైన కార్తీకమాసం చివరి వారం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ మాధవి లత దంపతులు భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్తిక మాసం శుభ సందర్భంగా నెలరోజుల నుండి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతోని భగవంతుని ఆరాధనలో నిమగ్నమై ఉన్న సందర్భంగా భోజనాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు జిల్లాలో ఉన్న గౌడ సంఘం నాయకులు ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రన్ గౌడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ గౌడ్ రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజమౌళి గౌడ్ డాక్టర్ జయంతి గౌడ్ డాక్టర్ రాజేందర్ డాక్టర్ గాయత్రి గౌడ్, సత్యనారాయణ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మల్లేశం గౌడ్ సాయి గౌడ్ కొత్తకొండ గంగాధర్ గౌడ్ కొండపల్లి తిరుపతి గౌడ్ గుల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ నల్లూరి రాజా గౌడ్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బొమ్మెన ప్రాజెక్ట్ మరమ్మతులకు (పర్మినెంటు రిపేర్) నిధులు మంజూరు

## -1 కోటి 55 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ...

## -హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు రైతులు...



కోరుట్ల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) కథలాపూర్ మండల పరిధిలో గల బొమ్మన ప్రాజెక్టు గతంలో వర్షల కారణంగా దెబ్బతినడంతో మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషి తో 1 కోటి 55 లక్షలు రూపాయల నిధులు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసింది బొమ్మెన ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం పట్ల రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రాజ్యసభ ఎంపీ కెఆర్ సురేష్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు

## ఎంపీ నిధులతో నిర్మించబోయే ఓపెన్ జిమ్ కు భూమి పూజ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 21 (వృదయం విలేఖరి) మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ ఎంపీ కెఆర్ సురేష్ రెడ్డి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు ఎట్టి నిధుల ద్వారా నిర్మించబోయే ఓపెన్ జిమ్ కు శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

## -ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 21 (వృదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాలకు సంబంధించిన ఏడు లక్షల 85 వేల రూపాయల విలువగల 27 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం



జగిత్యాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల పట్టణం బీర్పూర్ మల్యాల పెగడపల్లి గొల్లపల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుల పై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా నిరాదరణ కు గురి చేస్తే వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హితభోదలు చేస్తూ హెచ్చరించారు ధీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు ఇంద్రయ్య కరుణ లు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ ప్రారంభం

## ♦ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 21 (వృదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో 69వ ఎస్ జి ఎఫ్ గేమ్స్ 2025 జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ నిర్వహించారు ఇట్టి టోర్నమెంటుకు ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ను ప్రారంభించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలో మనలో క్రమశిక్షణను పోరాటపటమను నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం వలన శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్న క్రీడలు ఇచ్చే శక్తి ధైర్యం ఆత్మవిశ్వాసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు పల్లె ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా తమ ప్రతిభను రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలకు చాటి చెప్పగల సమర్థత కలిగి ఉన్నారని అలాంటి ప్రతిభను వెలికి తీయడానికి మరిన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ భరోసా ఇచ్చారు గ్రౌండ్లో క్రీడా పరికరాలు శిక్షణా వసతులు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు విద్యార్థులు ప్రతిరోజూ ఒక గంట అయినా క్రీడల్లో పాల్గొని శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డీఈవో రాములు మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల విద్యాధికారులు ఉపాధ్యాయులు నిర్వాహకులు కోచ్ లు క్రీడాకారులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్ల మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించండి

## ♦ తాసిల్ చౌరస్తా నుండి టవర్ రోడ్...

## ♦ టవర్ నుండి గంజి రోడ్... రోటరీ పార్క్ పక్క రోడ్డు...

## ♦ జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ



జగిత్యాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోగల పట్టణానికి ముఖ్య కూడళ్ళైన తాసిల్ చౌరస్తా టవర్లకు సంబంధించి చౌరస్తా నుండి టవర్ వరకు ఉన్న రోడ్డు టవర్ నుండి చౌరస్తా వరకు గల రోడ్డు ను ఒకసారి ప్రత్యేకంగా పరిశీలించండి అని కోరుతూ జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ ఇట్టి రోడ్డుపైన నిత్యం కొన్ని వందల టూ వీలర్స్ కొన్ని వేల మంది నడుస్తూ ఉన్న ప్రధాన రోడ్డు గతంలో ఇట్టి రోడ్డు వేయాలని పలుమార్లు గతంలో గత కలెక్టర్లను కలిసి విన్నవించడం జరిగిందని మొన్నటికి మొన్న తేదీ 21 6 2025 గత ఐదు నెలల క్రితం కూడా కలెక్టర్కు దరఖాస్తు ఇచ్చిన ఫలితం శూన్యం అని మున్సిపాలిటీ కి కొన్ని వందల కోట్ల ఖర్చు పెడుతున్న అసలు అత్యవసరమైన రోడ్డును డ్రైనేజీలను వదిలేసి రోడ్లు మంచిగా ఉన్న స్థానంలో తిరిగి రోడ్లు వేయడం మంచిగా ఉన్న డ్రైనేజీలను కులకొట్టి డ్రైనేజీలు కట్టడం జరుగుతుంది తప్ప ఎక్కడైతే అత్యవసరమైన రోడ్లు ఉన్న వాటిని మాత్రం పట్టించుకోవడంలేదని అందుకు ఇట్టి రోడ్లే ఉదాహరణ ఇప్పటికైనా ఇట్టి రోడ్ల పరిస్థితిని గురించి అధికారులను తెలుసుకొని వెన్ను వెంటనే రోడ్డు వేయాలని ఇక్కడ ప్రజలందరి పక్షాన వినతి చేస్తున్నట్లు అనుమాండ్ల జయశ్రీ తెలిపారు ఇట్టి రోడ్లలో గుంతలు ఏర్పడి రోడ్ల మధ్య గ్యావ్ ఏర్పడి ఎంతోమంది పడిపోతున్నారు గతంలో కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని రోటరీ పార్క్ పక్క సందులో కూడా కొన్ని వేల మంది నడుస్తుంటారు ఎన్నిసార్లు అక్కడ ఉన్నా దుకాణ యజమానులు దరఖాస్తులు ఇచ్చారు నాట్లు కూడా వేసి నిరసనలు తెలిపారు గతంలో ఇట్టి రోడ్డు గురించి కూడా కలెక్టర్కు 21 6 2025 న దరఖాస్తు ఇచ్చిన ఎటువంటి చర్య లేకపోవడంతో తిరిగి దరఖాస్తు ఇస్తున్నానన్నారు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ప్రజలకు అత్యవసరమైన ఇట్టి రోడ్లకు సిసి రోడ్లు మాత్రమే వేయాలని బిటి రోడ్లు వద్దని తెలియజేస్తూ వెనువెంటనే ఇట్టి మూడు రోడ్లకు అంచనాలు వేయించి టెండర్లు పిలిచే రోడ్లు తొందరగా పూర్తయ్యే విధంగా కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తూ జగిత్యాల పట్టణ ప్రజలు ఆ ప్రాంత పరిసర ప్రజలందరి పక్షాన విన్నవిస్తూ లేఖ రాస్తున్నట్లు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# ఆయిల్ ఫామ్ పంటల సాగుపై శిక్షణ



జగిత్యాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) తేదీ 21 11 2025 శుక్రవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మేడిపల్లి ప్యాక్స్ పరిధిలో ఆయిల్ ఫామ్ పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం మేడిపల్లి సహకార సంఘంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డి హెచ్ ఎస్ ఓ గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాకు 3750 ఎకరాల లక్ష్యం కేటాయించబడినదని ప్రతి మొక్కకు 213 రూపాయలు మొత్తం ఖర్చు కాగా 20 రూపాయలకే సబ్సిడీపై అందజేస్తామని బిందు సేద్యంపై సబ్సిడీ ఇస్తున్నామని ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తామని తెలిపారు ప్రస్తుతం టన్ను ధర 19700 ఉందని అన్ని రకాల పంటలను అంతర పంటలుగా వేసుకోవచ్చు అని తెలిపారు అనంతరం మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ మాట్లాడుతూ వారి నుండి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని తెలిపారు ఈ పంట ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించవచ్చని దేశస్తుల జాతియుత్పత్తి పెరుగుతుందని తెలిపారు పేస్ పరిధిలో లక్ష్యాన్ని చేరుకొని జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపరిచిందిగా సూచించారు ఈ సందర్భంగా ఎస్సీ సంఘం రైతులు 40 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చి డీడీలు కట్టడం జరిగింది వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి అభినందిస్తూ రైతులందరూ ఈ విధంగా ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి బొందయ్య హెచ్ ఈ ఓ ఏ అనిల్ కుమార్ మంజుల లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భరత్ సిగ్నెట్ డ్రిప్ కంపెనీ డిసిఓ దేవేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు రాయితీ వివరాలు. ఆల్ఫా మొక్కలు నాటినప్పటినుండి మూడు సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగును ఒక్కో ముక్క ధర 193 రూపాయలు కాగా రాయితీపై కేవలం 20 రూపాయలకే ఇవ్వబడును తోట విస్తరణ మొత్తం నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి ఒక సంవత్సరమునకు 4200 చొప్పున చెల్లించబడును బిందు సేద్యం పరికరాలను ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీపై బిసి చిన్న సన్నకారు రైతులకు 90 శాతం రాయితీపై ఇతర రైతులకు 80 శాతం రాయితీపై అందజేయబడునని మండల ఉద్యాన విస్తరణ అధికారి ఏ అనిల్ కుమార్ తెలిపారు

# నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయండి.

## ♦ ఒకే రోజు నలుగురు మంత్రులను కలిసిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల మంజూరి చేయాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు ఇందులో భాగంగా కోరుట్ల గుండంపెల్లి మల్లాపూర్ ఖానాపూర్ నిర్మల్ బస్సును త్వరగా ప్రారంభించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రులు నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పాత్రల అందజేత

## -ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కోరుట్ల మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ నాయకులు ఫహీం అంజయ్య భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి వివేక్ ను కలిసిన జప్తి నాచారం గ్రామస్తులు



వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి నవంబర్ 21 శుక్రవారం రోజు హైదరాబాద్ సెక్రటేరియట్లో మంత్రి వివేక్ ను కలిసి పలు సమస్యలను విన్నవించారు జప్తినాచారం గ్రామ ప్రజలు.తమ గ్రామం నుండి సిరిసనగండ్ల కు వెళ్లే రోడ్డుతో పాటు ధాన్యం ఆరబెట్టుకోడానికి, పంటలను అమ్ముకోడానికి గాను సరైన స్థలం లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామానికి చెందిన గ్రామ కంఠం లాంటి భూముల్లో అర్హులైన గ్రామస్తులు ఇల్లు నిర్మించుకుంటే ఇంటి పర్మిషన్ తో పాటు ఇంటి నెంబర్ కేటాయించాలని మంత్రిని కోరగా సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, పేద ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారని తెలిసింది.ఈ కార్యక్రమం లో ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు ముస్త్యాల నర్సిములు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ముస్త్యాల కిషన్, జిల్లా ఎన్ఎస్యుఐ కార్యదర్శి భాను,తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఎగ్జిబిషన్ లో శాంభవి మోడల్ స్కూల్ విద్యార్థికి మొదటి బహుమతి



వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి నవంబర్ 21 సిద్దిపేట జిల్లా స్థాయిలో 2025 వ సంవత్సరానికి గాను నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామం లో గల శాంభవి మోడల్ స్కూల్ నుండి టీచర్ శ్రీలత గైడ్ గా వ్యవహరించగ సుస్థిర వ్యవసాయం పై నిర్వహించిన ప్రాజెక్టులో భాగంగా విద్యార్థిని ఎం తపశ్విని అండ్ టీం కు జిల్లాస్థాయిలో మొదటి బహుమతి లభించగా మెమెంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని ఎంపీ రఘునందన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్టు ప్రిన్సిపల్ మిద్దె రమేష్ తెలిపారు. తపస్విని అండ్ టీం మొదటి బహుమతి అందుకున్నందుకుగాను స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి):రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు, సమస్యలు, మెనూ అమలు, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ జిల్లా కోఆర్డినేటర్లు, వసతి గృహాలు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, అన్ని రెసిడెన్షియల్, వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హెచ్ ఎంలు, ఎస్ఓలు, హెచ్డబ్ల్యుఓలు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.డైట్, కాస్మొటెక్ చార్జీలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇంతకు ముందు ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించామని, అది అమలు జరగడం లేదని అంటూ ఇకనుండి అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. బాలికల వసతి హృహాల్లో తప్పక సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం ఇవ్వాలని ఆదేశించారు. వారంలో మూడు రోజులు తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీలు తగ్గిపోయాయని, క్రమం తప్పక తనికీలు చేయాలన్నారు. ఏదేని ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. రెసిడెన్షియల్, వసతి గృహలు తనిఖీలు చేసి గుర్తించిన సమస్యలపై నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. చలికాలంలో వేడినీరు ఇవ్వాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, ఎలాంటి నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారి ఇందిర, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శన..జిల్లా కలెక్టర్



సిద్దిపేట, 21 నవంబర్ (వుదయం ప్రతినిధి)సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో శుక్రవారంప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే విధులకు హాజరు. మెడికల్ ఆఫీసర్ తో సహా మిగతా వారందరూ గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ మంజుల సెలవులో ఉన్నట్లు సిబ్బంది తెలపగా డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి అనుమతి తీసుకున్నారా అని ఆరా తీసి అనుమతి లేనిదే సెలవు తీసుకుని ఇష్టానుసారంగా సమయ వేళలు పాటించకున్న, విధులు సక్రమంగా నిర్వహించనీ ప్రతి ఒక్క అధికారి జీతం లో కోత విధించడం తో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నీరు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం మంచి భవనం, వైద్య పరికరాలు, స్టాఫ్ ను అందజేస్తుందని సిబ్బందికి తెలిపారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూర్ గ్రామంలోనీ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రోజు వారిగా లోడ్ కాగానే ట్రక్ షిట్ జెనరేట్ చెయ్యాలని రైతులకు పే మెంట్ లో జాప్యం కాకుండా చూసుకోవాలని సెంటర్ సిబ్బంది నీ ఆదేశించారు. ఇక్కడ లోడ్ చేసిన ధాన్యం అన్నదాత మిల్– గాడిచర్ల పల్లి, లక్ష్మీ నర్సింహ మిల్– పుల్లూరు లోని మిల్లులకు పంపిస్తున్నట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండాలని తేమశాతం రాగానే గన్నిలలో నింపి వెంటనే లోడ్ చెయ్యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పలిన్ కవర్లు కప్పుకోవాలని రైతులకు సూచించారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడి రిమాండ్ కు తరలింపు



ధర్మపురి నవంబర్ 21(వుదయం విలేకరి): హత్యాయత్నం కేసులో నిందితుడి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై జి. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూగత జూన్ నెలలో శాలపల్లె గ్రామానికి చెందిన మాదురి.లత వై/ఆఫ్ తిరుపతి అనునామి తన భర్త మాదూరి తిరుపతిని మద్యం తాగవద్దని మందలించినందుకు ఆమెపై కోపం పెంచుకొని ఉద్దేశ పూర్వకంగా ఇంట్లో ఎవరు లేని సమయంలో మాదూరి.తిరుపతి తన ఇంట్లోని కత్తితో తన భార్య మాదూరి లత కడుపులో పొడిచి ముంబయికి పారిపోగా లత తమ్ముడు మచ్చ మల్లేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు అయినది. గురువారం నిందితుడు మాదూరి తిరుపతి ఇంటికి తిరిగి రాగా ఎస్సై మహేష్ శుక్రవారం అతన్ని అదుపు లోకి తీసుకొని జ్యూడిషియల్ కస్టడీ కి పంపినట్లు తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలోబాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



నవంబర్ 21 భూపాలపల్లి వుదయం ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతిక సారధి ఎర్రన్న కళాబృందం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో బాల్య వివాహాల నిర్మూలన అంశంపై ఆటపాటలతో ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ చిట్యాల మండల సూపర్వైజర్ జి జయసుధ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎర్రన్న కళాకారులు మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజంలో వ్యక్తిగ కాకుండా ఒక శక్తిగా ఎదగాలని అందుకు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని దానికి సంబంధించిన పౌష్టికరమైన భోజనాలు ఆహార పదార్థాలు తినాలని ఆరోగ్యంగా ఉంటేనే మనం దేశ భవిష్యత్తుకు ఏదైనా సహాయం చేయగలుగుతాం అని అదే విధంగా చదువు అనేది గొప్పనైనటువంటి వరమని ఈ వయసులో చదువుకోవడం అన్ని వసలతో కూడిన అదృష్టమని అన్నారు పిల్లలు చదువు పట్ల శ్రద్ధ వహించాలని వారి ఒక క్రమశిక్షణ అలవాటు మంచి పద్ధతులు వారిని ఉన్నత స్థితికి తీసుకెళ్తాయని కళాబృందం వారి పాటల రూపంలో మాటల రూపంలో తెలియజేశారు అదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి జయప్రద మాట్లాడుతూ పిల్లలు ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని చదివే వాళ్ళ జీవిత గమ్యాన్ని మారుస్తుందని చదువు లేకుంటే మన భవిష్యత్తు శూన్యమని ఆడపిల్లల పట్ల జరిగేటటువంటి వివక్షలు అనేక రకమైనటువంటి దుశ్చర్యలు మనం కనులారా చూస్తున్నామని వాటిని పారద్రోలడానికి చదువు అనేటువంటి ఆయుధాన్ని చేత పట్టుకుని ఈ సమాజంలో ఉన్నటువంటి విషపు కోరాలని పీకాలని అందుకు ఆత్మస్థైర్యం ముఖ్యంగా ఉండాలని అన్నారు విద్యార్థినులైన మీరు ఆహార విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పౌష్టికారమైనటువంటి ఆహార పదార్థాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండగలుగుతారని దానికి అన్ని రకాల పనులు చేసుకోవడానికి సులభతరం అవుతుందని తెలిపారు మీరు మీ పట్ల చదువు పట్ల తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల భక్తి భావంతో ప్రేమ ఆప్యాయలతో ఉండాలని ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికి తగ్గట్టుగా ఒక్కొక్క మెట్టు కట్టుకుంటూ వెళ్లాలని మీ లక్ష్యం పూర్తి అంతవరకు వదలొద్దని పట్టుదలతో క్రమశిక్షణతో ఓపికతో మీ శ్రమను ఒక ఆయుధంగా మలచాలని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జీ జయప్రద అంగన్వాడి కార్యకర్తలు అలాగే కళాబృందం సభ్యులు ఎర్రన్న దుప్పటి రవి ఈర్ల సాగర్ యాకు ఖాళీలు స్వప్న రజిత శ్యామల అనిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమీరా వాణి దివ్య ధనలక్ష్మి శ్రీలత శివ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ రోజు చిట్యాల మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మండల్ లెవెల్ చెకుముకి పోటీలలో పాఠశాల కళాశాలకు చెందిన తరుణ్, హాసిని, రిషిత రెండో బహుమతి పొందినట్లు వారిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయుడు అభినందించారు.

# సుధీర్ కుమార్ కు డాక్టరేట్



పెద్దవంగర, నవంబర్ 21 (వుదయం ప్రతినిధి):మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన బొచ్చుల సుధీర్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. అర్థశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ జాడి నరసింహారావు పర్యవేక్షణలో "తెలంగాణలో చేనేత పరిశ్రమ సామాజిక–ఆర్థిక విశ్లేషణ" అనే అంశంలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు రత్నమ్మ – చంద్రయ్యల కృషి, త్యాగం, విద్య నేర్పిన గురువులు, డాక్టర్,, బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి వల్లనే నేను డాక్టరేట్ అందుకున్నానని పేర్కొన్నారు. పీహెచ్డీ పట్టా సమాజం పట్ల నా బాధ్యతను మరింత పెంచిందని, సమాజ శ్రేయస్సు కోసం తన వంతుగా పాటుపడుతానని తెలిపారు. కాగా సుధీర్ కుమార్ కు డాక్టరేట్ రావడం పట్ల ప్రొఫెసర్లు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సరస్వతి అంత్య పుష్కరాలు పటిష్ట ఏర్పాట్లు.. కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి): సరస్వతి అంత్యపుష్కరాలు దిగ్విజయంగా నిర్వహించడానికి భక్తులకు చేయాల్సిన సౌకర్యాలపై వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఆర్అండ్బి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. వచ్చే సంవత్సరం మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న అంత్యపుష్కరాలను, గత పుష్కరాల తరహాలోనే సమర్థవంతంగా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. శాఖల వారీగా చేపట్టాల్సిన పనులపై స్పష్టమైన ప్రణాళికలు, అంచనా నివేదికలను త్వరగా సమర్పించాలని సూచించారు.తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాటు, వసతి, వైద్య సదుపాయాలను సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా, శాశ్వత హెలిపాడ్ నిర్మాణం చేపట్టాలని, పుష్కర ఘాట్ల వద్ద బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని, నూతన మరుగుదొడ్ల వద్ద సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

పిండ ప్రధానం షెడ్ను త్వరగా అందుబాటులోకి తేవాలని, సరస్వతీ మాత విగ్రహం పైకప్పు, ప్లాట్ ఫామ్ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఎస్పీ సూర్యనారాయణ, దేవాలయ ఈఓ మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



సిద్దిపేట, 21 నవంబర్ (వుదయం ప్రతినిధి) శుక్రవారం సమీకృత జిల్లా సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎచ్ కె ఆర్ పరిధిలోని రాజీవ్ రహదారి వెంబడి పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు కలిసి పర్యవేక్షణలో 32 జంక్షన్ లను గుర్తించిన ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు నెల లోపు పూర్తి చెయ్యాలని ఎచ్ కె ఆర్ అధికారులను ఆదేశించారు. రహదారులపైన పక్కన చెట్ల కొమ్మలు రోడ్ మధ్యలోకి వంగడం వలన ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున రోడ్ వరకు కొమ్మలు తొలగించాలి. డ్రంస్టిక్స్, బ్లింకర్, ఐ మ్యాక్స్ లైట్లు, రి పెయింటింగ్, సైన్ బోర్డ్, స్పీడ్ గన్స్, మీడియం మార్కర్స్ ఆమార్చాలని, దుద్దేడ కుకునూరు పల్లి వద్ద సర్వీస్ రోడ్ కోసం భూ సేకరణ, అనధికారిక డివైడర్ కటింగ్ మునివెయ్యలి. నేషనల్ హైవే నిర్మాణంలో సైతం భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ పైన ప్రయాణించే ప్రతి వాహన దారిని ప్రాణాలు ముఖ్యమైన భద్రత చర్యలు ఒక బాధ్యతగా చేపట్టాలని ఎచ్ కె ఆర్, అర్ ఎ అండ్ బి అధికారులను ఆదేశించారు. కొమురవెల్లి కామన్ వద్ద ప్రమాదాలు జరగకుండా బస్ బే ఏర్పాటుకు భూ సేకరణ చేసి భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టడానికి అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రెగ్యులర్గా ధాబాలు, వివిధ పరిశ్రమలు, ఇటుక భట్టీలు పలు ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లేబర్ మత్తు పదార్థాలు వాడకుండా మరియు అక్రమ రవాణా చేయకుండా తరచూ పర్యవక్షణ చేయాలని పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులకు తెలిపారు. పాఠశాల మరియు కళాశాలల చుట్టూ 100 యాడ్స్ పరిధిలో దుకాణాల్లో పొగాకు మరియు మత్తు పదార్థాలు విక్రయించినట్లయితే వెంటనే పోలీస్ అధికారులకు తెలుపాలని డీఈఓ కి తెలిపారు.

# ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ఆహ్వానం



పెద్దవంగర, నవంబర్ 21 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 5 నుంచి 10 వరకు చదువుతున్న (ప్రీమెట్రిక్) విద్యార్థుల నుండి స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 5 నుండి 10 వరకు చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు 2025–26 స్కాలర్షిప్ కోసం ఆన్ లైన్లో ఈ నెల 25 వరకు https://telanganaepass.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేయాలన్నారు. ఆన్ లైన్ దరఖాస్తు ఫామ్, విద్యార్థుల ఆధార్, కులం, ఆదాయం, పాస్ ఫోటో, బ్యాంకు ఖాతా తదితర ధృవ పత్రాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని కోరారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమిష్టి బాధ్యత – హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్



వరంగల్, నవంబర్ 21 (వుదయం జిల్లా ప్రతినిధి) : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో సమీక్షలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమిష్టి బాధ్యత అని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం రోజున వరంగల్ జిల్లా దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను తెలుసుకొని ఈ క్రింది సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల వివరాల యొక్క ఘనాంకాలను పరిశీలించడం జరిగినది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రజల అవసరాల కొరకు ప్రభుత్వము ఏర్పాటు చేసినవి అందులో పని చేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రజలకు అందించవలసిన సేవలను సమయ పాలన పాటించి ఎలాంటి అంతరాయం కలగకుండా సేవలందించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారులు ప్రతి మెడికల్ ఇన్స్టిట్యూట్ ను క్రమము తప్పకుండా పర్యవేక్షణలు చేస్తూ ఫలితాలు రాబట్టడానికి సిబ్బందిని ప్రోత్సహించాలని కోరినారు. వర్షాల వల్ల అంటు వ్యాధులు రాకుండా తీసుకున్న జాగ్రత్తలు సంతృప్తికరంగా ఉన్నాయని అయినా మలేరియా డెంగ్యూ కేసులు విజృంభించకుండా చూడాలని ఆదేశించినారు. సంక్రమిత అసంక్రమిత వ్యాధుల పైన నిరంతరము సర్వేల ద్వారా తెలుసుకొని పరీక్షలు చికిత్సలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలలో గర్భిణీ స్త్రీల నమోదు వ్యాధి నిరోధక టీకాల పట్టికలో సూచించిన విధంగా అవసరమున్న ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపినారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ సెక్షన్లు జరగకుండా గర్భిణీ స్త్రీలకు వారి సంబంధిత కుటుంబ పెద్దలకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి వ్యక్తి వారి ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మరియు ప్రోగ్రాం అధికారులు పూల బొకేతో ఆహ్వానం పలకడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్ డాక్టర్ మోహన్ సింగ్ స్థానిక వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ రాజ్ డాక్టర్ రాకేష్ పల్లె దావకాన వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్కెర రామచంద్రయ్య.**

**పలు డిమాండ్లతో కలెక్టర్,ఎం పి లకు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం.**





నాగర్ కర్నూల్ నవంబర్ 21(వృదయం ప్రతినిధి)జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం మాత్రమేనని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్కెర రామచంద్రయ్య అన్నారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లకి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. టిడబ్ల్యూజేఎఫ్ చక్కెర రామచంద్రయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ నిరంతరం చేస్తున్న కృషిని వివరించేలా,అనేక కాలంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ తక్షణ జోక్యం కోరారు.ఇండ్ల స్థలాల కేటాయింపుఏళ్ల తరబడి పెండింగ్ ఉన్న ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించాల్సి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదులో వేలాది జర్నలిస్టులకు స్థలాలు కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు సుప్రీంకోర్టు తాజా తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికి వచ్చిన నేపథ్యంలో జర్నలిస్టులకు కొత్తగా సమగ్రమైన విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్పొరేషన్లు,జిల్లా కేంద్రాలు నియోజకవర్గ మరియు మండల స్థాయిల్లో నివాస సౌకర్యం లేక జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను వివరించారు.అక్రిడిటేషన్ కార్డులు గత ఏడాదిన్నర కాలంగా తాత్కాలిక స్టిక్కర్లతోనే విధులు నిర్వహించాల్సి వస్తోందని రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది జర్నలిస్టులకు పర్మినెంట్ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని,రాష్ట్ర మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. హెల్త్ కార్డులు పనిచేయకపోవడంరాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40 వేల హెల్త్ కార్డులను కార్పొరేట్ ఆసుపత్రులు స్వీకరించకపోవడం వల్ల జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, కంట్రిబ్యూషన్ మొత్తం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై దాడులు హై పవర్ కమిటీ ఏర్పాటుఇటీవలి కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నందున, పోలీస్,రెవెన్యూ,న్యాయ, సమాచార,జీఏడీ శాఖల సమన్వయంతో హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి కేసులను వేగంగా పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే ఉన్న జీ.ఓ అమలులోకి రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.కార్మిక శాఖ పరిధిలో త్రైపాక్షిక కమిటీలను చురుకుగా నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి (ఎన్/ డి) బాదం పరమేశ్వర్సభ్యులు మల్లికార్జున్ సాగర్,బి.కురుమయ్య,పంగిడి చెరువు వెంకటస్వామి, మాసయ్య,మల్లేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా,

- రైతుల పంటనష్టంపై వెంటనే చర్యలు,
- ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



అచ్చంపేట నవంబర్ 21(వృదయం ప్రతినిధి)శుక్రవారం మండల పరిధిలోని మర్లపాడు తండా గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి అమరేందర్, అధికారులతో కలిసి సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు.

నక్కలగండి ప్రాజెక్టు ముంపు ప్రభావానికి గురయ్యే నక్కలగండి తండా, మర్లపాడు తండా, కేశ్య తండా, మన్నేవారిపల్లి గ్రామాల ప్రజలకు పునరావాసం మరియు పునర్నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రకటించారు. ముంపు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అక్కడి ప్రజలతో సమావేశమై వారి అవసరాలు, అభిప్రాయాలు, పునరావాసంపై ఉన్న సందేహాలను వివరంగా తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ప్రత్యక్ష ఆదేశాల మేరకు తాము ఈ ప్రాంతానికి వచ్చి ముంపు ప్రభావం, పునరావాస పనులు, పంట నష్టాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ముఖ్యమని, ముఖ్యమంత్రి సూచనల ప్రకారం ప్రతి కుటుంబం, ప్రతి రైతు, ప్రతి తండాకు న్యాయం జరిగేలా యంత్రాంగం పనిచేస్తుందని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, %ాా% తండాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి, తమ పరిధిలో చేయాల్సిన పనులను ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తిగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. పునరావాసానికి సంబంధించిన ప్రతీ పని పారదర్శకంగా, వేగంగా జరిగేలా స్వయంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ప్రజలు ప్రధానంగా తమ భవిష్యత్ నివాస స్థలం సౌకర్యాలతో ఉండాలని, పునరావాస చర్యలు ఆలస్యం కాకూడదని, విద్య, ఆరోగ్య, రవాణా వంటి మౌలిక వసతులు సమీపంలో ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతీ అర్హుడికి తప్పకుండా వర్తించే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ప్రజల కోరికలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని ఎంపిక చేయడానికి ప్రభుత్వం అందుబాటులో ఉన్న భూములను పరిశీలిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ప్రాంతంలో సరిపడ ప్రభుత్వ భూమి అందుబాటులో లేకుంటే, అచ్చంపేట సమీపంలోని హాజీపూర్ వద్ద ఇప్పటికే గుర్తించిన ప్రత్యామ్నాయ భూమిలో పూర్తి స్థాయి పునరావాస కాలనీలను నిర్మించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ పునరావాస కాలనీలు కేవలం ఇండ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, నీటి సౌకర్యం, విద్యుత్, అంతర్గత రహదారులు, డ్రెయినేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైటింగ్, కమ్యూనిటీ హాల్స్ వంటి అన్ని మౌలిక వసతులతో రూపుదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఇందుకోసం భూ సర్వే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, నిర్మాణాల రూపకల్పన సిద్ధం అవుతోందని, సంబంధిత నిర్మాణ సంస్థలతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. పునరావాసానికి సంబంధించి మరిన్ని సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నామని చెప్పారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, తాగునీటి పథకాలు వంటి సేవలను కూడా కొత్త కాలనీల్లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

అలాగే మర్లపాడు గ్రామ ప్రజలు సంక్షేమ పథకాలు అందటంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ఆరోగ్య పథకాలు, రైతు బంధు, పెన్షన్లు వంటి పథకాలు ప్రతి అర్హుడికి అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. ముంపు ప్రాంత గ్రామాల పునరావాసం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతైన అంశమని, గ్రామస్థులకు ఎలాంటి నష్టం లేకుండా ప్రతి కుటుంబం సురక్షితమైన కొత్త ప్రాంతంలో మెరుగైన వసతులతో కొత్త జీవితం ప్రారంభించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. పునరావాసం పూర్తయ్యే వరకు ప్రభుత్వం ప్రజల వెంటే నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

అంతకుముందు, %ాా% నక్కలగండి ప్రాజెక్టు నుండి విడుదలైన నీటి ప్రవాహం మరియు ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల ప్రభావాన్ని కూడా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పత్తి, వరి వంటి ముఖ్య పంటలు పెద్దఎత్తున తడిసి దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న నష్టాల స్థాయిని సమగ్రంగా అంచనా వేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి వివరాలతో నివేదికలు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. పంట నష్టం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునే చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన పంటలకు పంటనష్టం పరిహారం అందేలా ప్రత్యేక నివేదికలు పంపించామని, రైతులకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలను ప్రభుత్వం త్వరగా అమలు చేస్తుందనే, వర్షాలు, వరదలతో ప్రభావితమైన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత వ్యాపారాలు, చిన్న వ్యాపారాల వల్ల నష్టపోయిన వారు కూడా స్వయంగా వచ్చి తమ సమస్యలను వివరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు ఆయా ముంపు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి లక్ష్యం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

నారాయణపేట నవంబర్ 21( వృదయం ప్రతినిధి)డ్రగ్స్ గంజాయి రహిత సమాజం నిర్మించడం మన అందరి సామూహిక బాధ్యత అని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్తా భారత్ అభియాన్' కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ముందుగా భరతమాత చిత్ర పటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు, యువతకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలు వాటి నియంత్రణపై సమగ్ర అవగాహన కల్పిస్తూ ప్రొజెక్టర్ ద్వారా షార్ట్ ఫిలిం వీడియోస్ ప్లే చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నార్కోటి డ్రగ్ అనేది ఒక టెర్రరిస్ట్ లాంటిది అని దేశం మొత్తం నాశనం చేస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాల్లో యువత ఎక్కువగా ఉన్న దేశం, భారతదేశం అని ప్రస్తుత కాలంలో ఒక దేశాన్ని నాశనం చేయాలంటే న్యూక్లియర్ బాంబులు వేయనక్కర్లేదని, దేశ యువతని నాశనం చేస్తే ఆదేశాన్ని అంధకారంలోకి నెట్టొచ్చని, అందుకు డ్రగ్స్ అనే మహమ్మారిని ఇతర దేశాల నుండి మన దేశంలోకి పంపించి యువతను డ్రగ్స్ మహమ్మారికి అలవాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదాహరణకు భారత దేశం మొత్తంలో ఆర్మీకి ఎక్కువ ఎన్నిక అయ్యేవారు పంజాబ్, హర్యానా రాష్ట్రాలు ఉండేవి అలాంటి రాష్ట్రాలలో యువతకు డ్రగ్స్ అలవాటు చేసి రాష్ట్ర మొత్తం యువత నిర్వీర్యం అవడం జరుగుతుందని కావున అలాంటి దురాలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండి దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఎస్పీ అన్నారు. యువతను ఈ చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సమాజంలో అవగాహన పెంచాలని, యాంటి నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్‌ను ఒక్కసారి తాగితే జీవితం మొత్తం అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది అని మత్తు పదార్థాల వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయి అని డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు



నారాయణపేటలో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రమాణం చేయిస్తున్న ఎస్పీ

ప్రశ్నార్థకమవుతోంది. ఈ సమస్యను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు, ప్రతి తల్లిదండ్రులు, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి యువకుడు ముందుకు రావాలి అన్నారు.ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తూ కనిపించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సమాజాన్ని కాపాడే యోధులు కావాలని ఎస్పీ గారు చెప్పారు.కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్ , సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సునీత, బజరంగ్ దళ్ అధ్యక్షుడు వడ్ల శ్రవణ్, కార్యదర్శి కన్న శివకుమార్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్, ఏబీవీపీ కన్వీనర్ నరేష్, వెంకటరమణ వెంకటేష్ ఆకాష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట నవంబర్ 21( వృదయం ప్రతినిధి)నారాయణ పేట జిల్లాలో చిత్తడి నేలల ( వెట్ ల్యాండ్స్) జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో చిత్తడి నేలల (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం తడి భూముల నోటిఫికేషన్ - రాష్ట్ర ఉత్తర్వులలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దులు,నోటిఫికేషన్ కోసం జిల్లా తడి భూముల కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి చైర్మన్ గా అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 3 నెలల్లోపు జిల్లాలోని అన్ని చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని, 6 నెలల్లోపు తెలియజేయవలసిన చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం నియంత్రణ కోసం, వాటి సంక్షిప్త పత్రాల ఆధారంగా గుర్తించబడిన చిత్తడి నేలలను సిఫార్సు చేయాలన్నారు. ఒక సంవత్సరం లోపు అన్ని చిత్తడి నేలల సమగ్ర డిజిటల్ జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నోటిఫైడ్ చిత్తడి నేలలు వాటి ప్రభావ జోన్లలో నియంత్రించాల్సిన అనుమతించాల్సిన కార్యకలాపాల సమగ్ర జాబితాను అభివృద్ధి చేయాలని చెప్పారు. నిషేధిత కార్యకలాపాల జాబితాకు ఏవైనా చేర్పులు ఉంటే సిఫార్సు చేయాలన్నారు. నోటిఫై చేయబడిన ప్రతి తడి భూములకు సమగ్ర నిర్వహణ ప్రణాళికను సమీక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలలు (సంరక్షణ నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం నిర్దేశించిన విధంగా తడి భూముల నోటిఫికేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి జిల్లాలో ఒక జిల్లా తడి భూముల కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హైదరాబాద్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి అభ్యర్థన మేరకు నారాయణ పేట జిల్లా చిత్తడి నేలల కమిటిని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. కాగా ఈ కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్,కన్వీనర్ మెంబర్ గా జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్లతో కూడిన 7 మంది సంబంధిత శాఖల అధికారుల బృందం కమిటీ ఉండనుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారి బ్రహ్మ నంద రెడ్డి పాల్గొన్నారు.

# నందిన్నెలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**అత్యవసర సమయాల్లో రక్తం అంధక ఎందరో అబాగ్యులు చనిపోయిన వాళ్లు ఉన్నారు. అటువంటి అవసరం తలెత్తరాధన్న ఉపాయముతో నందిన్నే గ్రామానికి చెందిన కొందరు యువకులు పెద్దల సహాయముతో మూడు సంవస్స రాలనుండి స్వచందంగా రక్తధానం ఇచ్చి ఎందరికో సహాయపడేలా చేస్తున్నారు.**

గద్వాల నవంబర్21 (వృదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కె టి దొడ్డి మండలం నందిన్నె గ్రామములో శుక్రవారము రక్తధాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తధాన శిబిరములో ముప్పై మంది రక్తధానం ఇవ్వడం జరిగిందని. నందిన్నే గ్రామ యువకులు చెప్పడం జరిగింది. ఇలా ప్రతీ సంవత్సరము రక్త దాన శిభిరాన్ని నందిన్నే గ్రామ యూత్ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యములో స్వచ్ఛంద రక్త ధాన శిభిరాన్ని నిర్వహిస్తామని, అందులో ప్రతీ సంవస్సరము ఇరవై నుండి ముప్పై మంది ధాక స్వచ్ఛందగముగా రక్తం ఇస్తూ అత్యవసర సమయాల్లో ఉపయోగ పడాల్లన్న ఉద్యేశ్యము తోనే శిభిరాన్ని ఏర్పాటు చేసి రక్తధానము చేస్తుంటామని చెప్పారు. ఎందరో అభాగ్యులకు జీవదాతలు కావడమే మా లక్ష్యమని మనస్ఫూర్తిగా రక్తదానం చేస్తున్నామని రక్తధానం చేసిన ప్రతీ ఒక్కరికి గద్వాల బ్లడ్ బ్యాంకు వారిచే గుర్తింపు కార్డు ఇస్తారని ఈ కార్డు వల్ల అవసరమైనప్పుడు జనరల్ హాస్పిటల్లో కార్డు చూయించిన రక్తం పొందుటకు అవకాశముంటుందన్న ఉద్దేష్యమే ఈ రక్తధాన శిబిరము అని, రక్తము ఇవ్వడము వల్ల శరీరము ఎంతో ఉషారుగా ఉంటుందని ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడం వల్ల మళ్ళీ కొత్తరక్తం వస్తుందని, ఆరోగ్యం మెరుగుపరుచుకో వడానికి ఇదొక మంచి అవకాశమని మళ్ళీ వచ్చే సంవస్సరము రక్తధాన శిభిరములో అధిక సంఖ్యలో పాల్గొనాలని కొందరికైనా సహాయం చేసే భాగ్యము మన గ్రామ ప్రజలలే కాక చుట్టు పక్క గ్రామ ప్రజలు వచ్చి ఇటువంటి కార్యక్రమములో పాల్గొని విజయవంతం చెయ్యాలని గ్రామ పంచా యతీ సెక్రెటరీ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహాదేవ్ సప్లయర్ కిష్టప్ప శివుడు ఫీల్డ్ అసిస్టెంట్ వీరు ప్రజలను కోరుకుంటూ వేరొకరికి ప్రాణదాతలు కావాలన్నారు.





# ఆపరేషన్ చపుత్ర 56 మంది యువకులకు కౌన్సిలింగ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట నవంబర్ 21( వృదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పరిధిలో గురువారం రాత్రి, లోకల్ పోలీసులు, ప్రత్యేక దళాలు ఆపరేషన్ చపుత్ర కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీలో, హొటల్, షాపుల ముందల, పబ్లిక్ ప్లేసుల వద్ద అనుమానాస్పదంగా గుమికూడి యువతీ%-%మహిళలకు అసౌకర్యం కలిగించేలా తిరుగుతున్న వారు నారాయణపేట నుండి 26, మక్తల్-18,మరికల్ -07, కోస్గి - 5 మంది మొత్తం 56 మంది యువకులను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. అనంతరం వారందరికి మహిళల పట్ల గౌరవం, ఈవ్ టీజింగ్ %-% హరాస్మెంట్‌పై చట్టపరమైన శిక్షలు, బాధ్యతాయుత ప్రవర్తన, యువత భవిష్యత్తుపై ప్రభావం వంటి అంశాలపై యువతకు వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో చైతన్యం కల్పిస్తూ, ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి యువకులే రాబోయే భావితరాలకు బాటసారులని అలాంటి యువత నేడు అర్ధరాత్రి వరకు కాలనీలలో విచ్చలవిడిగా తిరుగుతూ దారిన పోయే వారిపై అనుచిత వాక్యాలు చేస్తూ తమ విలువైన బంగారు సమయాన్ని వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమకున్న సమయాన్ని వృధా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని కావున తమకున్న ప్రతి ఒక్క నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.



ఆసిఫాబాద్ నవంబర్ 21 (వృదయం ప్రతినిధి)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మరియు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే రెండు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు అమ్మాలని, తద్వారా మద్దతు ధరతో పాటు బోనస్ పొందవచ్చని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన మీదట అభివృద్ధి పనులను చేపట్టనున్నామని, అందులో భాగంగా కల్వాడ నుండి ఒడ్డుగూడ వరకు రూ.41 కోట్ల అంచనాతో బ్రిడ్జిలతో సహా డబుల్ బీటీ రోడ్ నిర్మించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్డిఓ దత్తారావు, డిసీఎస్ఓ వసంత లక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకటి, ఏడీఓ మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ధనుంజయ్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, పీఏసీఎస్ అధికారి, సామ్యూల్, ఎమ్మార్వో షరీఫ్, ఏపీఎం ప్రకాష్, సీఈఓ బక్కన్న, ఎంపి ధన్ రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోగన్న, ఆర్ఐ నాగభూషణం, ఏఈఓ లావణ్య, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, ప్రణీత్, భాజపా మండల అధ్యక్షులు దామోదర్, రైతులు, మీడియా మిత్రులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సమాజ అభివృద్ధిలో సైన్స్ దే కీలక పాత్ర జన విజ్ఞాన వేదిక.



మధిర,నవంబర్ 21(వృదయం ప్రతినిధి)సమాజ అభివృద్ధిలో మూఢనమ్మకాల తరిమివేతలో సైన్స్ దే కీలక పాత్ర అని జనవిజ్ఞాన వేదిక మధిర మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం విజయకుమార్ అజ్మీర రవి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మధిర నందు జనవిజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం,ప్రగతి కోసం,స్వావలంబన కోసం సైన్స్ పేరుతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంపాఠశాల,మండల,జిల్లా రాష్ట్రస్థాయిలలో సైన్స్ సంబరాల నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలుగా నిలిచిన విద్యార్థుల తో ప్రభుత్వ,ప్రైవేటు, రెసిడెన్షియల్ విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక సిపిఎస్ జిహెచ్ఎస్ మధిర నందు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ యొక్క ఉ పయోగాలను విద్యార్థులకువివరించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో జెవివి మండల పూర్వ అధ్యక్షులు ధనిశెట్టి భాస్కరరావు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అపోలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్ సంపత్ కుమార్.



మధిర,నవంబర్ 21(వృదయం ప్రతినిధి)మధుర మెయిన్ రోడ్ లోని అపోలో మెడికల్ షాపు నందు శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి హాజరైనారు. అపోలో మెడికల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిబిరంలో మధిర ప్రజలు అత్యధికంగా పాల్గొని ఉచిత సేవలు వినియోగించుకోవడం జరిగింది. అంతేకాకుండా అపోలో వారి రకరకాల ఉత్పత్తులు డిస్కౌంట్ ధరలకు విక్రయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అపోలో మేనేజర్ రవీంద్ర రెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ మురళి,తెలంగాణ క్యాంప్ ఇంచార్జి అనురాగ్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపోలో మెడికల్ 24/7 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని డిస్కౌంట్ కూడా అందిస్తున్నామని మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

# పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయండి

### కేంద్ర మంత్రి జయంత్ సింగ్ చౌదరి ని కోరిన టిఆర్.ఎల్పి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 21 ( వృదయం ప్రతినిధి) భద్రాద్రి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ అధ్యక్షులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ సింగ్ చౌదరిని ఆ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్ కోరారు. తెలంగాణ పర్యటన సందర్భంగా హైదరాబాద్ వచ్చిన రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ అధ్యక్షుడు జయంత్ సింగ్ చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన కట్టా సతీష్ జిల్లాలో పార్టీ పటిష్టత కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేవలం సింగరేణి కంపెనీ మీద ఆధారపడి జీవనం కొనసాగించిన నాటి నుండి ఇప్పటి వరకు అనేక మార్పులు జరిగినప్పటికీ జిల్లా కేంద్రం కొత్తగూడెం తో పాటుగా ఇల్లందు ప్రాంతంలో కొత్త పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన పరిశ్రమలు నెలకోల్పేందుకు సహకరించాలని కట్టా సతీష్ కోరారు. పరిశ్రమల స్థాపనతో జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేయాలని కోరారు.

# డాక్టర్ శంకర్ నాయక్ కు ఘన సన్మానం..



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 21 (వృదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ అధ్యక్షతన బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు భద్రాద్రి జిల్లా జేఏసీ చైర్మెన్ డాక్టర్ శంకర్ నాయక్ ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ శంకర్ నాయక్ దేశవిదేశాలలో చేస్తున్న వైద్యసేవలను బంజారా ఉద్యోగ సంఘాల నాయకులు కొనియాడారు. అదేవిధంగా జిల్లా తుల్జా భవాని మాత ఆలయ నిర్మాణంలో విశేష కృషి చేస్తున్నారని,అలాగే జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవో పునరుద్ధరణకు భవిష్యత్తు కార్యచరణ రూపొందించాలని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... బంజారా జాతి ఉపాద్యాయ సంఘాలు తనను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. బంజారా జాతి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎల్లవేళలు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా తుల్జా భవాని మాత జాతర ఫిబ్రవరి నెలలో జరుపుతామని దీనికి అందరూ అమ్మవారి సేవలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా హైదరాబాదులో ఉన్న బంజారా హాస్పిటల్ సేవలను అందరు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ శాలువాతో సత్కరించారు. వారితో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో చిన్నారి బాలుడు విశ్వామిత్ర గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించి, కలెక్టర్ తో అనేకమార్లు అవార్డు అందుకున్న సందర్భంలో జేఏసీ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు భూక్య కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ రాజయ్య, గ్రీన్ ఎర్త్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ రాథోడ్, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రవి, జిల్లా నాయకులు మోతిలాల్ ,టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోతు హరిలాల్, ఎస్ టి యు జిల్లా అంపాడు మండల నాయకులు వెంకట్, ఉపాధ్యాయ ఉద్యోగ మండల జిల్లా నాయకులు, చందర్ నాయక్, గూగుల్ బద్రు, ధరావత్ధారియ, జయరాం, తారా సింగ్ , బాలు, కిరణ్ కుమార్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి: సిఐటీయు రాష్ట్ర కమిటి సభ్యులు శీలం నరసింహారావు.




మధిర,నవంబర్ 21(వృదయం ప్రతినిధి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఎర్రుపాలెం మండల మహాసభ అమరజీవి కామ్రేడ్ సగ్గుర్తి సంజీవరావు నగర్ కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సీఐటీయూ నాయకులు చిత్తరు కిషోర్,గంతల నాగేశ్వరావు,బుజ్జమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటి శీలం నరసింహారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు స్వాతంత్రం పూర్వం నుండి అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్నటువంటి ట్రేడ్ యూనియన్ చట్టలు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేసి పెట్టుబడుదారుల మెప్పు కోస%శీ% బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్ లను తయారు చేయడం దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు,రైతులు,కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతిఘటించలన్నారు. ఈ మహాసభ ప్రారంభ సూచికగా ఆశ వర్కర్ యూనియన్ కార్యదర్శి నంద్రు సుధారాణి జెండా విష్కరించారు. అనంతరం ఈ మహాసభలో సిఐటియు మండల కమిటీ ఏకగ్రీవంగా సీఐటీయూ మండల కన్వీనర్ మద్దాల ప్రభాకర్ కో కన్వీనర్ దుదిగం బసవయ్య ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభలో సగ్గుర్థి వెంకట కృష్ణ, నక్క పుల్లయ్య, దుదిగం శ్రీను,సిఐటియు వివిధ అనుబంధ రంగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో పలువురికి ఘన నివాళులర్పించిన రజాక్..



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 21 (వృదయం ప్రతినిధి)రామవరం సిఆర్పి క్యాంప్ లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు వాలి మరణించారన్న వార్త తెలియగానే కొత్తగూడెం ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు వారి వాసానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసే నాయకురాల్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ మంచి నాయకురాలిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ. ఎ చిన్న పనైనా పూర్తయ్య దాకా వదిలిపెట్టేది కాదని కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలిని కోల్పోవడం చాలా బాధగా ఉందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేయడం జరిగింది. అలాగే పెనగడప వాస్తవ్యులు కాంగ్రెస్ నాయకుడు గౌర్రె బాబు, దిల్దార్ ఖాన్ ల అమ్మ చనిపోయిన వార్త తెలుసుకొని పెనగడపలోని వారి నివాసానికి వెళ్లి వారి అమ్మకు నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

దమ్మపేట , నవంబర్ 21( వృ దయం ప్రతినిధి )ఆర్టీసీ బస్సును టాటా ఏస్ వ్యాను వేగంగా ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ముష్టిబండ జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది .ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వడ్లగూడెం వైపు నుండి మందలపల్లి వైపు వస్తున్న టాటా ఏస్ వ్యాను ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అతివేగంగా ,అజాగ్రత్తగా నడుపుతూ ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొట్టి ప్రక్కనే వున్న కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టి టాటా ఏస్ వ్యాన్ పల్టీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది . ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి మండలం , నామవరం కు చెందిన టాటా ఏస్ డ్రైవర్ భూక్యా అజయ్ , వ్యాన్ ఓనర్ ఉమ్మడి రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి .బస్సులో వున్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు .క్షత గాత్రులను 108 వాహనం ద్వారా దమ్మపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు .రోడ్డు ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై సుమారు అర్ధగంట పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది . సంఘటనా స్థలానికి చేరుకున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి రోడ్డుపై అడ్డంగా పడిన విద్యుత్ తీగలను పోలీస్ సిబ్బంది ,స్థానికులు .

## బీటీ రోడ్డు , బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



ఆసిఫాబాద్, నవంబర్ 21, (వృదయం ప్రతినిధి)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని బొప్పురం గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రూ. 3 కోట్ల 13 లక్షల అంచనాతో నిర్మించనున్న బ్రిడ్జి మరియు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా బొప్పురం గ్రామానికి రావడం జరిగిందని, అప్పుడు తాము ఇచ్చిన హామీ మేరకు ఈరోజు రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.



ఆసిఫాబాద్ నవంబర్ 21 (వృదయం ప్రతినిధి)కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రానికి చెందిన బండ సాగర్ గౌడ్, గుర్నులే గోపాల్ ఇటీవలే పరమపదించారు. శుక్రవారం సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసాలకు వెళ్లి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు

## బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

లక్షెట్టిపేట, నవంబర్ 21 (వృదయం ప్రతినిధి ):మండలంలోని జెండా వెంకటపూర్ గ్రామానికి చెందిన బండారి రామలక్ష్మి(95) అనే వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సురేష్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. మృతురాలు వయస్సు పై బడటం తో ఇబ్బంది పడుతుండేది. గత కొద్దిరోజులుగా తరచు కుటుంబీకులకు చెబుతూ ఇంకా తనకు చావు రావడం లేదు అని బాధపడేది. ఇంట్లో వాళ్ళు ఓదార్చిన తన ప్రవర్తనలో మార్పు రాలేదు. వృద్ధాప్యం పై పడటంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. మృతురాలి కొడుకు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

## చెకుముకి మండల స్థాయి సైన్స్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన అభ్యాస్ విద్యార్థులు



మేళ్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 21 (వృదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన చెకుముకి మండల స్థాయి సైన్స్ పోటీలలో మేళ్లచెరువు మండలానికి చెందిన వివిధ పాఠశాలలు పాల్గొనగా అభ్యాస స్కూల్ విద్యార్థులకు ప్రథమ బహుమతిని గెలుపొందడం జరిగింది. గెలుపొందిన వారికి షీల్డలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెకుముకి కమిటీ సభ్యులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## అయ్యప్ప మాలదారులకు బిక్ష ఏర్పాటు



దమ్మపేట ,నవంబర్ 21( వృ దయం ప్రతినిధి ) మందలపల్లి మాజీ ఉపసర్పంచ్ , మాజీ దిశ కమిటీ సభ్యులు ,ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ ( సూర్య ) జన్మదినాన్ని పురస్కరించుకుని ఉయ్యూరు లో అయ్యప్ప మాలాదారులకు శుక్రవారం గారపాటి సూర్యనారాయణ – అనురాధ దంపతులు భిక్షను ఏర్పాటు చేశారు .ఈ పుణ్య దంపతుల ఆధ్వర్యంలో సుమారు 350మంది అయ్యప్ప మాలదారులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిరువురు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేసినందుకుగాను అయ్యప్ప మాలధారులు గారపాటి సూర్యనారాయణ – అనురాధ దంపతులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాలధారులు, గురు స్వాములు ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర యాకుబ్ నాయక్ కుటుంబాన్ని పరామర్శ తెలంగాణ శ్రీనివాస్ నాయక్



చెన్నరావుపెట్, నవంబర్ 21 ( వృదయం ప్రతినిది): చెన్నారావుపేటజి మండలంలోని జల్లీ గ్రామ వాస్తవ్యులు రైల్వే ఉద్యోగి అజ్మీర యాకూబ్ నాయక్ అనారోగ్యంతో మరణించారు ఈ విషయం తెలిసి నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆ గ్రామ పెద్దమనుషుల సమక్షంలో మనోధైర్యాన్ని కల్పిస్తూ... యాకుబ్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తిరస్తు అంటూ తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కన్నీటి పర్వంతో ప్రార్థించారు... అలాగే రైల్వే శాఖ నుంచి వచ్చే ప్రతి బెన్ఫిట్స్ వారి కుటుంబానికి చెందడం కోసం రైల్వే అధికారులు సహాయం చేయాలని విన్నవించారు వార్డు మెంబర్ నార్లపురపు రాజు, రైల్వే ఉద్యోగస్తులు మోహన్ నాయక్, యాకాంబరం, రమేష్, సుధాకర్, రాంబాబు,అనిల్, బాలాజీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మత్స్యకారులు ఏకం కండి

♦ చెన్నారావుపేటలో ఘనంగా జాతీయ మత్స్యశాఖ దినోత్సవం.

♦ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన ముదిరాజ్ మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు



చెన్నరావుపేట్ నవంబర్ 21 ( వృదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాతీయ మత్స్యశాఖ దినోత్సవం పురస్కరించుకొని చెన్నారావుపేట మండలంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు హంస విజయరామరాజు ఆధ్వర్యంలో సంఘం నాయకులు శుక్రవారం ఉదయం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశం కాగా సంఘం అధ్యక్షులు హంస విజయరామరాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం విజయరామరాజు మాట్లాడుతూ మత్స్యకారులు ముదిరాజులు ఐక్యమత్యంతో ఉండి హక్కుల సాధనకై పోరాడాలి మత్స్యకారుల సంక్షేమ మత్స్య పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుండి వచ్చే రాయితిలు, రిజర్వేషన్లు అమలు అయ్యేలా పోరాడాలని మత్స్యకారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చింతకాయల నరేందర్, వరంగంటి సంతోష్, హంస మహేందర్, హంస నరేష్, జెట్టబోయిన వీరభద్రయ్య, హంస సాంబయ్య, లక్కరాజు, ముత్యం రాజు, అల్లాడి వీరస్వామి, లక్క ఇంద్రయ్య, పిట్టల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీసం వేత్తనం 26000/- రూపాయలు ఇవ్వాలి

– ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం.



కుత్బుల్లాపూర్, నవంబర్ 21,(వృదయం ప్రతినిధి): మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేత్తనం రూ. 26000/-, అలాగే కార్మికుల సమస్యల పై నవంబర్ 26వ తేదీన ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలనీ కార్మికులను కోరడం జరిగింది. సి.డి.ఎం.ఎ ఆఫీసు ముందు ధర్నాకు సంబంధంచిన వినతిపత్రని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేబ్బీర్ అలీకి అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన ఛలో హైదరాబాద్ లో భాగంగా సి.డి.ఎం.ఎ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపల్ లో పని చేసే కార్మికులు హాజరై వారి సమస్యల పరిస్కారం కోసం పెద్ద ఎత్తున్న కార్మికులు తరలి వస్తున్నారని అన్నారు. మున్సిపల్లో పని చేసే కార్మికులకు కనీస వేతనం 26000/- రూపాయలు చేయాలనీ, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ లేని వారికీ కల్పించాలని, క్యాజువల్ లివలు ఇవ్వాలని, గత కెసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులు దేవుళ్లు అన్ని కచ్చితంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మారచ్చిపోయారని, మాకు వేతనాలు పెంచక సుమారుగా 6సంవత్సరాలు అయిందని, వేతనాల సవరణ కాలం జూలై 22, 2022కు అయిపోయిందని ఇంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పే రివిజన్ మాటే లేదని, వెంటనే కనీస వేత్తనము 26000/- చేయాలనీ డిమాండ్ చేశారు. నవంబర్ 26వ తేదీన జరగబోయే ఛలో హైదరాబాద్ కార్యక్రమనికి పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



వెల్దండ నవంబర్ 21 (వృ దయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జిల్లా మత్స్యకారుల డైరెక్టర్ క్యాసారపు వెంకటయ్య ముదిరాజ్ సంఘం 11వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు , ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు అనంతరం మాట్లాడుతూ.ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ ల్లోకి మార్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం తెలంగాణ బిసి కమిషన్ తగిన అదేశాలను జారీ చేసి ముదిరాజ్లకు న్యాయం చేయాలని కోరారు. ముదిరాజుల సంఖ్య పరంగా అభివృద్ధి కోసం బడ్జెట్లో 20,000 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యశాఖకు 3000 వేల కోట్ల రూపాయలను కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. 50ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య మత్స్యకార అభయహస్తం ప్రారంభించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బయ్య మల్లయ్య, పిల్లి దేవేందర్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బాదేపల్లి మల్లేష్ ,ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్,నాయకులు రంగరాతి శ్రీశైలం , మారేపల్లి శ్రీనివాస్ ,సదమోని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కమిషనర్ అయోధ్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 21 (వృదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం హనుమకొండలోని హరిత కాకతీయకు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

జిల్లా పర్యటన నిమిత్తం వచ్చిన సమాచార శాఖ కమిషనర్ అయోధ్య రెడ్డికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# మేక పోతుకి రక్త మార్పిడి

-మనుషులకు రక్త మార్పిడి చూశాం.

-కానీ ఇక్కడ మేక నుండి మేకపోతుకి రక్త మార్పిడి జరిగిందండోయ్

-ఎక్కడబ్బా అనుకుంటున్నారా

-ఐతే ఈ మ్యాటర్ చదవండి మీకే తెలుస్తుంది



కోదాడ ,నవంబర్ 21 (వృదయం ప్రతినిధి): కోదాడ పట్టణం లోని ప్రాంతీయ పశు వైద్య శాలలో వివిధ రకాల శాస్త్ర చికిత్సలు చేసి పశు ప్రేమికుల ప్రశంశలు పొందుతున్నారు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య.కోదాడ పట్టణానికి చెందిన బసనబోయిన పున్నయ్య మేకపోతు కు గోమార్లు పట్టి రక్తం పీల్చడంతో అపస్మారక స్థితిలో ఉన్న మేకపోతును కోదాడ ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య ఎలాగైన మేకపోతుకు రక్తం ఎక్కించాలని లేకుంటే అది చనిపోతుందని గమనించి రైతు వద్ద ఉన్న మేకల రక్తం తీసి మేకపోతుకు ఎక్కించారు. అనంతరం రైతులు పశువుల కొట్టాల్లో పరిశుభ్రత పాటించాలని, సంవత్సరం లో ఒకటి రెండు సార్లు పేలు గోమార్ల నివారణ మందులు వాడాలని సూచించారు. చనిపోతుందనుకున్న మేకపోతు ను బ్రతికించిన పశు వైద్యుడికి రైతు కృత్ఞతలు తెలిపారు.

# అనారోగ్యంతో అంగన్వాడి ఆయా మృతి

-అంగన్వాడి అధికారులు, టీచర్లు, ఆయాలు మృతదేహానికి శ్రద్ధాంజలి.



ఖానాపురం, నవంబర్ 21 (వృదయం ప్రతినిధి): మండలంలోని కీర్యతండాకు చెందిన అంగన్వాడి ఆయా జరుపుల మాలి (48) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహంపై అంగన్వాడి అధికారులు, టీచర్లు, ఆయాలు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలికి కుమారుడు కుమార్తె ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


# కబ్జాల నుండి ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవాలి

-మాజీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, నవంబర్ 21,(వృదయం ప్రతినిధి): దుండిగల్ మండల్ పరిధిలోని మల్లంపేట్, సర్వేనెంబర్ 170/1 రెండు ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు చేసి ప్రజలకు అమ్మకం చేస్తున్న కొందరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాచుపల్లి వైపు 22 ఎకరాలు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు కూల్చివేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజు తండ్రి పేరు పై 166/23 భౌరం పేట్ లో ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక ముగింపు ఉత్సవాలు



వెల్దండ నవంబర్ 21 (వృ దయం ప్రతినిధి) మండల కేంద్రంలో గత నెల రోజుల నుండి ప్రతినిత్యం కార్తీక పూజలు ఘనంగా నిర్వహించారు శుక్రవారం కార్తీక మాస ముగింపు రోజు బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు హనుమాన్ చాలీసా పటణం గావించారు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి గారి నివాసంలో కార్తీక పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు ప్రతినిత్యం కార్తీక పూజలు నిర్వహించిన వారికి కండువాలు కప్పి అభినందించారు అనంతరం అన్నదాన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ వై కృష్ణారెడ్డి, విజయేందర్ రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, రామాచారి, వజ్రాలింగం, రంగయ్య, శ్రీశైలం, వెంకటయ్య, మల్లేష్, నాగయ్య, శ్రీశైలం, తోపాటు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదమా హత్యా మాజీ సర్పంచ్ మృతి పై అనుమానాలు



గద్వాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా, కేటీ దొడ్డి మండలం, నందిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన సాధారణ రోడ్డు ప్రమాదం కాదని, ఇది ముమ్మాటికి హత్యేనని మృతుడి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పోలీసులు ఈ కోణంలో దర్యాప్తును వేగవంతం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న భీమరాయుడు తన యూనికార్న్ బైక్ పై గద్వాల నుంచి తన స్వగ్రామం నందిన్నెకు వెళ్తుండగా జాంపల్లి వద్ద ఈ దారుణ సంఘటన జరిగింది. ఒక బొలెరో వాహనం ఏపీ 39 డబ్ల్ హెచ్ 3068 వెనుక నుంచి వచ్చి చిన్న భీమరాయుడు వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన తర్వాత బొలెరో వాహనం ఆయన్ను సుమారు 250 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో చిన్న భీమరాయుడు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం అనంతరం బొలెరో వాహనం నడిపిన వ్యక్తి వెంటనే ఆ ప్రాంతం నుంచి పరారయ్యాడని సాక్షులు పేర్కొన్నారు. ప్రమాదంపై అనుమానాలు ఉన్నాయి కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్న చిన్న భీమరాయుడు అన్న పెద్ద భీమరాయుడు ఘటనపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. "ఇది కేవలం రోడ్డు ప్రమాదం కాదని, మా తమ్ముడిని ఎవరో ఉద్దేశపూర్వకంగానే హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు," అని ఆయన అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకుల పరామర్శ చిన్న భీమరాయుడు మృతి విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బాసుహన్మంతు వెంటనే మృతుడి స్వగ్రామానికి చేరుకున్నారు. వారు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించేలా చూస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బొలెరో వాహనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూల్ జిల్లా, గోనెగండ్ల గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటన హత్యా లేక రోడ్డు ప్రమాదమా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఘటన వెనుక ఏమైనా వ్యక్తిగత కక్షలు లేదా రాజకీయ కారణాలు ఉన్నాయా అనే అంశాలపై దృష్టి సారించి, పరారీలో ఉన్న బొలెరో డ్రైవర్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు

♦ ఒకరి పేరు మీద మంజూరైన ఇంటిని మరొకరు నిర్మాణం.

♦ మండల వ్యాప్తంగా ఇలా ఎన్ని జరుగుతున్నాయో ప్రజల ఆరోన.

ఖానాపురం, నవంబర్ 21 (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడుతుండగా మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఒకరి పేరు మీద మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మరొకరి పేరు మీద నిర్మాణం జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై మండల వ్యాప్తంగా ఇలా ఎన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయోనని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఎవరి పేరు మీద ఇందిరమ్మ ఇండ్లు మంజూరైదో అట్టి లబ్ధిదారుల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగే విధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇట్టి విషయమై పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ హౌసింగ్ అధికారులకు పంచాయతీ కార్యదర్శికి తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరించడం అసలైన లబ్ధిదారులు మోసపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే ప్రస్తుతం మంజూరైన ఇంటి యజమాని పేరు మీదనే ఇంటిని నిర్మించుకునే విధంగా అధికారులు అట్టి లబ్ధిదారున్ని ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు తెలుపుతూ ఇలాంటి సంఘటనలను చూచిచూడనట్లు వ్యవహరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని మరల మండల వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# జ్ఞాన సరస్వతి గోశాలలో లలిత పారాయణ పఠనం



నాగర్ కర్నూల్ నవంబర్ 21(వృదయం ప్రతినిధి): జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గరలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ గోశాలలో మార్గశిర మాసం శుక్ల పాడ్యమి శుక్రవారం నాడు సామూహిక లలిత సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన పారాయణ పఠనం మహిళా భక్తులచే భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు దేవాలయంలో శ్రీ జ్ఞాన సరస్వతి లలితా సహస్ర నామ పారాయణ కమిటీ మహిళా భక్తులచే లలితా సహస్రనామాలు, మణిద్వీప వర్ణన, లింగాష్టకం సామూహికంగా పారాయణం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయము లో చిన్నారులకు అక్షర అభ్యాసాలు, అన్న ప్రసా పూజలు ప్రతి రోజు కోరిన భక్తులందరికీ శాస్త్రోక్తంగా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులందరిచే సామూహికంగా కుంకుమార్చన శాస్త్రోక్తంగా వేదమంత్రచరణల మధ్య నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పూజలలో పాల్గొన్న భక్తులందరికీ వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదలతో పాటు నిత్య అన్నప్రసాద శాలలో అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పారాయణ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్సకారుల దినోత్సవం వేడుకలు



గద్వాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి): గద్వాల పట్టణ కేంద్రంలోని 1వ వార్డ్,నది అగ్రహారం నందు నది అగ్రహారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించి ముదిరాజ్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య సంపాదన పెంపొందించాల్సిన బాధ్యత ముదిరాజ్ కులస్తుల అందరిపై ఉందని, ముదిరాజ్ కులస్తులను బి సి డి నుండి బిసి ఏ వర్గీకరణకు మార్చాలని మత్స్య కార్మికులకు చెరువులో చేపలు పట్టేందుకు వీలుగా రాయితీపై వలలు, తెప్పలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్ జిల్లా తాలూకా అధ్యక్షులు టి ఎన్ ఆర్ జగదీష్ జిల్లా యువజన అధ్యక్షులు అడ్వకేట్ పాండు గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు,జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నరసింహులు, కె.కె.భాయ్,చాపల చిన్న,ఫోటోగ్రాఫర్ బాలు గద్వాల్ పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి ప్లంబర్ జగదీష్,శేషన్న, కేకే వెంకటన్న మొగుడం సవరన్న, ఆటో ఆంజనేయులు, మగతం తిరుపతన్న, బంగి వసంత్, చిన్న శివ,నల్లన్న,నది అగ్రహారం ముదిరాజ్ యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల నవంబర్ 21 (వృదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జి. కృష్ణయ్య ఎ.ఆర్.ఎస్సై గా పదోన్నతి పొందిన నేపధ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ టి. శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు ఎస్పీ శ్రీనివాసరావు కొత్తగా పదోన్నతి పొందిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ కు స్టార్ తొడిగి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా విధుల పట్ల మరింత బాధ్యతను కూడా పెంచు తుంది. అన్నారు ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. వెంకటేష్, ఆర్. ఎస్సై విజయభాస్కర్, పాల్గొన్నారు